# திராவிட மொழிகளில் நாடக இலக்கியங்கள்

# DRAMATICAL LITERATURE IN DRAVIDIAN LANGUAGES

(Internationl Seminar)

(பன்னாட்டுக் கருத்தரங்கம்) Volume-II




EDITORS

Dr. P. Sivaraji, H.O.D of Tamil
Islamiah College (Autonomous) Vaniyambadi-635 752 VLR Dist T.N.

Dr. T.Sathya Narayana

Dr.Merugu Giri babu

Mr. M.Prasad

Dr. Kummetha Lakshminarayana

Dr. Jayalalitha

Dr. Vanni Arivalan


திராவிட மொழிகளில் நாடக இலக்கியங்கள்

DRAMATICAL LITERATURE IN DRAVIDIAN LANGUAGES


முனைவர் ப.சிவராஜி
முனைவர் டி.சத்திய நாராயணா
முனைவர் மெருகு கிரிபாபு
திரு. எம்.பிரசாத்
முனைவர் கும்மேதா லக்ஷ்மி நாராயணா
முனைவர் ஜெயலலிதா
முனைவர் வாணி அறிவாளன்




20-10-2016 அன்று **'பன்முக ஆய்வு களங்கள்'** என்னும் பொருண்மையில் வேலூர் ஊரீசு கல்லூரியும், வாணியம்பாடி பாரதி தமிழ்ச்சங்கமும், இராமநாயக்கன்பேட்டை இலக்கியா பதிப்பகமும் இணைந்து நடத்திய தேசியக் கருத்தரங்க


ISBN 978-81-930882-9

**இலக்கியா பதிப்பகம்**
176, இராமநாயக்கன்பேட்டை, அஞ்சல்
அம்பலூர், வழி.
வாணியம்பாடி வட்டம். வே.மா.
635 801. தமிழ்நாடு.



Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

# మునివాహనుడు - నాటకీకరణ

డా|| యస్. దివిజాదేవి
డి.కె. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
నెల్లూరు.
సెల్: 9246806307
E-mail: divija.devi1@gmail.com

284

వాస్తవికత ప్రధానాంశంగా కథలు, నాటకాలు, వ్యాసాలు వ్రాస్తున్న వారిలో ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు సుప్రసిద్ధులు. వీరు ఆదర్శవాది అచంచల విశ్వాసి, దళిత కథలకు పెట్టింది పేరు. వీరి సాహితీ సృజన మరెందరికో మార్గదర్శకం. నైరాశ్యులకు వీరి జీవితం స్ఫూర్తిదాయకం. వైష్ణవ సంప్రదాయంలోని పనిద్దరాళ్వారుల్లో ఒకరు తిరుప్పాణాళ్వారు. ఇనాక్ గారు దళితుడైన తిరుప్పాణాళ్వారును మునివాహనులుగా నాటకీకరించిన తీరు అమోఘం.

**నాటకం-చరిత్ర:**

"వృశ్చికే రోహిణీ జాతం శ్రీ పాణం నిచుళాపురే
శ్రీవత్సాం కం గాయ కేంద్రం మునివాహన మాశ్రయే" - (గురు పరంపర)

శ్రీ రంగమునకు సమీపమున నిచుళాపురమను నామాంతరము గల ఉరయూరను దివ్యక్షేత్రమున శ్రీహరి ఆజ్ఞచే శ్రీ వత్సాంశమున శ్రీప్రాణయోగి క్రీ.శ. 841 సంవత్సరమున వృశ్చికమాసమున రోహిణీ నక్షత్రమున అవతరించెను. వీరినే తిరుప్పాణాళ్వారు అంటారు. వీరు అయోనిజులు వరియెన్నునందు జన్మించిన వీరిని వరికోతలు కోసే వారైన పంచమ దంపతులు భగవత్ప్రసాదంగా భావించి పెంచుకున్నారు. వీరి పెంపుడు తండ్రి భజనలు చేయు పంచముడైన దాసరి. అతనిచే పెంచబడిన ఆళ్వారు, వీణనెత్తుకొని శ్రీ రంగనాథుని సన్నిధిలో పాడవలయునని తలచి, అంతిమ కులజుడైన తాను ఆ భాగ్యమునకు నోచుకోనందుకు వగచి, స్వామి సన్నిధికెదురుగా, కావేరీ నది దక్షిణ తీరమున నిలిచి స్వామినుద్దేశించి పాడుచుండెను.

ఉభయకావేరీ మధ్యస్థమయిన శ్రీ రంగము పరమ పావనం, సప్త ప్రాకార వేష్టితమగు శ్రీ రంగ దేవాలయమున విరాజిల్లియున్న శ్రీ రంగనాథుని తన జ్ఞానదృష్టితో వీక్షించి, శేష తల్పశాయియగు శ్రీ రంగనాథుని తన్మయ చిత్తముతో ధ్యానించుచు శ్రీ పాణియాళ్వారు ఆనందించుచుండెను. అతడు నారదునివలె సుస్వరముతో, తాళబద్ధముగ లయశుద్ధముగ అనేక రాగములతో పాటలు పాడుచుండగా శ్రీ రంగనాథుడు పరవశించి రంగనాయకితో కలిసి ఆనందమున వినుచుండెను.



ఆ సమయంలోనే లోకసారంగుడను భక్తుడు శ్రీరంగనాథుని సేవించుచుండేవాడు. ఆయన ప్రతిరోజు కావేరి నుండి సువర్ణ కలశముతో పుణ్యజలము తెచ్చి శ్రీ రంగనాథుని అర్ఘ్య, పాద్యాదులతో అర్చించేవాడు. ఒకనాడాయన కావేరినదికి నీరు తెచ్చుటకు వెళ్ళగా, తిరుప్పాణాళ్వారు తమ గానామృతముచే రంగనాథుని కీర్తిస్తూ... భక్తి పరవశముచే కనిపించారు. అపుడు ముని "అంత్యజా దూరముగ పొమ్ము.... నీకిచ్చట పనియేమి" అనిరి. ధ్యాన మగ్నుడగుటచే తిరుప్పాణులకు ఆ మాటలు వినిపించలేదు. దాంతో కోపించిన లోకసారంగముని ఆయనపై ఒకరాయి విసిరెను. అయినను ప్రాణయోగి చలింపలేదు. మునితో వచ్చిన ఇతర బ్రాహ్మణులు మరింతకోపించి రాళ్ళతో ఆళ్వారును కొట్టారు. ముఖము, కాళ్ళు, చేతులు గాయాలతో నెత్తురు చిమ్ముచున్నను ఆళ్వారుకు బాహ్యస్మృతి రాలేదు.

విసిగిపోయిన అర్చకులు ఆలయంలోకి వెళ్ళిపోయారు. తనగానము పూర్తయిన పిదప తిరుప్పాణాళ్వారుకు తన ఒడలు తెలిసెను. శరీరమంతా గాయపడి రక్తము ధారలు కట్టుతున్నా, దానికి కారణము శ్రీరంగనాథార్చకులని తెలుసుకొని కూడా ఆయన మనసు కలత చెందలేదు. వారి శరీరానికి ఆ బాధే తెలీలేదు. భక్త పరాధీనుడగు రంగనాథుడు బాధను తానే తీసుకొని అనుభవించదలచెను. ఫలితం స్వామి శరీరంపై రక్తము, గాయాలు అది గమనించి అర్చకులు భయంతో విషయం ఆదేశ రాజైన ధర్మవర్ధనునికి తెలిపారు.

ఒక రోజు శ్రీరంగనాథుడు లోకసారంగముని కలలో కన్పించి "కావేరీ తీరమున పాటలు పాడేవాడు 'పాణన్' కాదు. నాకు ప్రాణము. అతడు దూరముగా తొలగిపోలేదని రాళ్ళతో కొట్టారు కదా! మీరు అభిషేకము చేసే ఈ చోట నిలుచొని అతడు పాడాలి" అని రంగనాథుడు లోకసారంగమునిని ఆజ్ఞాపించగా ముని - "స్వామీ అతడు రాకున్నచో ఏమి చేయాలని" అడిగాడు. రాక పోయినచో భుజములపై ఎక్కించుకొని రావాలని ఆజ్ఞాపించాడు.

లోక సారంగముని హరి ఆనతి వినగానే నిదురలేచి, శుచియై శ్రీ ప్రాణయోగి సమీపమునకు చేరి సాష్టాంగ దండ ప్రణామమాచరించి, క్షమాపణలు కోరి, శ్రీ రంగనాథుని ఆనతిని విన్నవించాడు. ఎన్నో అవమానాలెదుర్కొన్న తిరుప్పాణ్ లోకసారంగముని పిలుపులోని ఆప్యాయతకు పరవశించాడు. అతని స్పర్శకు పులకరించాడు.

"అంటరాని నన్ను అంటి మీరు మలిన దేహులు కారాదు మునీంద్ర" అంటూ అతని ఆహ్వానాన్ని తిరస్కరిస్తాడు.

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.